క్లుప్తంగా

ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా రాజేశ్వర్



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట గ్రామ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా గజవాడ రాజేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా రామారపు రవీందర్, కోశాధికారిగా వీరేశం, మహిళా విభాగం అధ్యక్షురాలిగా రజని, ప్రధాన కార్యదర్శిగా మంజుల, కోశాధికారిగా వీణను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేశ్వర్ మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి. కోసం సహాయ శక్తుల కృషి చేస్తానని, వైశ్యుల సంఘటితం కోసం పాటు పడుతానని చెప్పారు.

ఫ్లెమింగ్ అధ్యక్షుడిగా శ్రీశైలంగౌడ్



మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని నవాబుపేట గ్రామ పరిధిలో ఉన్న ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ పరిశ్రమ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీశైలంగౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం యూనియన్ ఉద్యోగులు శ్రీశైలంగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పరిశ్రమ ఎండీ ప్రకాష్, ఎంప్లాయిస్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులకు ఏదైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పరిశ్రమ అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులకు శ్రీశైలంగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మైసయ్య, దయాకర్, సుబ్బారావు, లక్ష్మణ్‌రావు, వెంకన్న, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

శ్రీరామచంద్రుడి శోభాయాత్ర



రామాయంపేటలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

రామాయంపేట(మెదక్): పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీరామచంద్రుడి విగ్రహాన్ని పట్టణంలోని పురవీధులగుండా శోభాయాత్ర నిర్వహించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆలయంలో పూజలు చేశారు. మధ్యాహ్నం శ్రీరామచంద్రుడి తిరు కల్యాణోత్సవం, ఎదుర్కొళ్ల నిర్వహించారు.

విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం

మెదక్ కలెక్టరేట్: విద్యుత్ కార్మిక సంఘం జిల్లా సర్కిల్ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. జిల్లా సెక్రటరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులుగా అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, ప్రవీణ్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఉస్మాన్, వడ్ల తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేశ్‌గౌడ్, కిషన్, రాజయ్య, సలహాదారుగా కిరణ్, డివిజన్ అధ్యక్షుడిగా నాగరాజు, డివిజన్ సెక్రటరీగా ప్రతాప్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయిలు, కోశాధికారిగా వెంకటేష్, డివిజన్ ఉపాధ్యక్షుడిగా భిక్షపతి, గణేశ్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజేశ్, ప్రభాకర్ ఎన్నికైనట్లు తెలిపారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

మెదక్ కలెక్టరేట్: సమగ్ర శిక్షా ఉద్యోగులు మెదక్ సమీకృత కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మె మంగళవారం 8వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. 8 రోజులుగా చేస్తున్న సమ్మెతో ఎంఈఓ, డీపీఓ కార్యాలయాలు మూతపడ్డాయని తెలిపారు. అలాగే కేజీబీవీ, యూఆర్ఎస్ భవిత పాఠశాలల్లో బోధన ఆగిపోయినట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సమగ్ర శిక్షా కార్యవర్గంతో పాటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి



నర్సాపూర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్: లగచర్లలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్న డిమాండ్‌తో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శేఖర్, పార్టీ నాయకులు భిక్షపతి, నర్సింగ్ రావు, బబియానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తేవేయడంతో పాటు, వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ప్రదర్శిస్తున్న, నిరంకుశ, అణచివేత విధానాలకు నిరసనగా మంగళవారం మండలం వెల్మకన్న గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్‌గుప్తా, నాయకులు రవి, సాగర్, భూషణం, సాయగౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, మహేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నెల్లూర్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు చంద్రగౌడ్, యాదగౌడ్, మహిపాల్‌రెడ్డి, లాయక్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనర్సయ్య, నాగేశ్వర్‌రావు, భిక్షపతిరెడ్డి, బాపురావు, వెంకటేష్, లక్ష్మణ్, నర్సింహారెడ్డి, అశోక్, రాంచెంద్రంగౌడ్, తదితరులు ఉన్నారు.



వెల్మకన్నలో అంబేడ్కర్ విగ్రహం వద్ద వినతిపత్రంతో బీఆర్ఎస్ నాయకులు

రంగంపేటలో..

కొల్చారం(నర్సాపూర్): లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేసి, విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రంగంపేట, పోతంశెట్టిపల్లి గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ అధ్యక్షుడు దుర్గేశ్, మండల నాయకులు ఆంజనేయులు, రవీందర్, సిద్ధిరాములు, యాదవ్ గౌడ్, గౌరీ శంకర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పార్కు అభివృద్ధికి నిధులివ్వండి



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

నర్సాపూర్: నర్సాపూర్‌లోని అర్బన్ పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని తాను కేంద్ర మంత్రిని కోరినట్లు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్‌యాదవ్‌ను కలిసి శాలువాతో సన్మానించి పార్కు అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన అర్బన్‌పార్కుకు సెలవు రోజుల్లో ప్రజలు వచ్చి పర్యటిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకుపోయాయన్నారు. పార్కులో మరిన్ని వసతులు కల్పిస్తే అక్కడికి వచ్చే ప్రజలు మరింత ఆహ్లాదాన్ని పొందగలరని మంత్రితో చెప్పామన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయంలో మహా రుద్రం



పూజలు చేస్తున్న సుహాసినిరెడ్డి, రాజిరెడ్డి, మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మండల పరిధిలోని మల్లన్నగుట్టపై వెలసిన భ్రమరాంబసహిత మల్లికార్జునస్వామికి మహా రుద్రం, సహస్ర శ్రీ సూక్త పారాయణం, లక్ష పుష్పార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాధవానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో సుమారు వంద మందికిపైగా వేద పండితులతో పూజలు చేశారు. దీంతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఎమ్మెల్యే సునీతారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వేర్వేరుగా స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మైనంపల్లి హనుమంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీ స్వరూపారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌కు 'గో రక్ష మహా పాదయాత్ర'



చేగుంటలో గోరక్షణ మహాపాదయాత్రలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

తూప్రాన్: గోరక్షణ, భూరక్షణ దేశ ప్రజల రక్షణ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గురుస్వామి బాలకృష్ణ చేపట్టిన 'గో రక్ష మహా పాదయాత్ర' మంగళవారం తూప్రాన్ పట్టణానికి చేరుకుంది. శివాలయం వద్ద అయ్యప్ప స్వాములు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారి గుండా అయ్యప్ప దేవాలయం వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గురుస్వామి బాలకృష్ణ మాట్లాడుతూ.. దేశంలో గోవులు అంతరించిపోతున్నాయని, ఇది మానవ మనుగడకు ప్రమాదమన్నారు. గో సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. తాను కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర 77 రోజుల్లో తొమ్మిది రాష్ట్రాల మీదుగా 2,500 కిలోమీటర్లు ప్రయాణించినట్లు తెలిపారు. హిందు ధర్మం కోసం చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): భావితరాలు పంటలను పండించాలంటే గోరక్షణతోనే సాధ్యమని బాలకృష్ణ గురుస్వామి అన్నారు. గోరక్షణ మహాపాదయాత్ర పేరుతో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నిర్వహిస్తున్న యాత్ర మంగళవారం చేగుంటకు చేరుకోగా, అయ్యప్పస్వాములు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకంతో పంటలు పండించడం వల్ల కొన్ని సంవత్సరాల్లో భూసారం తగ్గిపోయి నేలపాడవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో గోవుపాత్ర ఎంతో గొప్పదని అవగాహన కల్పించేందుకు యాత్ర చేస్తున్నామని తెలిపారు. అనంతరం హనుమాన్ దేవాలయం వద్ద గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవింద్, వేణు, బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్, వీహెచ్‌పీ నాయకులు సురేశ్, భూపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బాగులు, నాయకులు పరంజ్యోతి, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.



తూప్రాన్‌లో గోవుకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న భక్తులు

వరినాటును పరిశీలించిన అధికారులు



కల్వకుంట గ్రామంలో వరి నాటును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం రైతు క్షేత్రంలో వరి నారుమడ్లను మండల వ్యవసాయ అధికారి మద్దూరి సోమలింగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత బాగా ఉండటం వలన వరి నాటులో ఆకు కొన భాగాలు ఎర్రగా అవుతున్నాయి. కావున రైతులు నాటులో ఉదయాన్నే నీరు తీసివేసి వెచ్చటి బోరు వీటిని వదలాలని సూచించారు. రైతులు అగ్గి తెగులు మచ్చలను గమనించినట్లయితే ట్రై సైక్లోజోల్ అనే మందును 0. 6 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

యాసంగి పంటల సాగుపై అవగాహన



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన రైతులు

పెద్దశంకరంపేట(మెదక్): యాసంగి పంటల సాగుపై రైతులకు రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐఏఎస్ డాక్టర్ బి.గోపి, సస్య సంరక్షణ నిపుణులు డాక్టర్. మాలతి అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని శివాయిపల్లి రైతువేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో యాసంగి సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చలికి పైరు ఎదగకపోవడం వంటి సమస్యలపై వివరించారు. వ్యవసాయ అధికారులు సూచనలు పాటించి రైతులు అధికదిగుబడులు పొందాలని, సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఓ కృష్ణ, ఏఈఓలు మమత, వినీత్, అఖిల్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

అసంపూర్తి సర్వేతో ప్రజల అయోమయం

నర్సాపూర్: కాంగ్రెస్ నాయకుల గ్రూపు రాజకీయాలతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని మున్సిపల్ ఐదవ వార్డు కౌన్సిలర్ బీజేపీ నాయకుడు సురేశ్ ఆరోపించారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ.. ప్రభుత్వం గత నెలలో మున్సిపాలిటీలోని ఐదవ వార్డును పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టి ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టిందన్నారు. సర్వే కొనసాగుతుండగా పలువురు కాంగ్రెస్ నాయకులు తమ గ్రూపు రాజకీయాల కోసం వార్డులో పర్యటించి ఇందిరమ్మ ఇల్లు తామే ఇప్పిస్తామని ప్రజలకు చెప్పి వెళ్లారన్నారు. అప్పటి వరకు వార్డులో 30 శాతమే సర్వే చేపట్టారని, కాంగ్రెస్ నాయకుల పర్యటన అనంతరం వార్డులో సర్వే నిలిపి వేశారని చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయం చేయడం తగదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల గ్రూపు రాజకీయాలతో నిలిచిపోయిన సర్వే విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిల దృష్టికి తీసుకెళ్లి, పేదలకు న్యాయం చేయాలని కోరారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నర్సాపూర్: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నర్సాపూర్‌లోని ఆయన కార్యాలయంలో నాగులపల్లి గ్రామానికి చెందిన మీనాకు రూ.25 వేలు, కాగాజ్ మద్దూర్‌కు చెందిన రేఖకు రూ. 19 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశాడు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): అంగన్‌వాడీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మనోహరాబాద్‌లో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలకు వేతనం పెంచాలని, మినీ టీచర్లకు వేతనం చెల్లించడం లేదన్నారు. వెంటనే వారికి వేతనం చెల్లించాలన్నారు. డిసెంబర్ నెల 16 వచ్చినా.. వారికి వేతనం అందకపోతే వారికి ఎలా పూట గడుస్తుందన్నారు.

పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా పద్మనాభం



నర్సాపూర్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా నర్సాపూర్ పట్టణానికి చెందిన పద్మనాభం నియమితుడయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, పద్మనాభంకు నియమాక పత్రం అందించారు. ఈ సందర్భంగా పద్మనాభం మాట్లాడుతూ.. పద్మశాలి కులస్తులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి పద్మశాలిలకు వచ్చే సంక్షేమ పథకాలను వారికి అందేలా చేస్తానని తెలిపారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నర్సింలు

శివ్వంపేట(నర్సాపూర్): రాష్ట్ర పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని దంతన్‌పల్లి గ్రామానికి చెందిన నర్సింలు నియామకమయ్యారు. మంగళవారం హైదరాబాదులోని హరిహర కళభవన్‌లో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్ నియామకం పత్రం అందజేశారు.

అనుమతులు లేని నిర్మాణాలు చేపట్టొద్దు



చందూర్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చేస్తున్న ఆర్ఐ సునీల్, తదితరులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తగిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ సునీల్ చౌహాన్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని చందూర్ గ్రామంలోని సర్వే నెంబర్ -2లో అక్రమంగా నిర్మించిన షెడ్డులను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సైతం సర్వే నెంబర్-2లో అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చేసి, నోటీసులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు తప్పనిసరిగా సంబంధిత అధికారుల అనుమతులు అవసరమన్నారు. ఇష్టానుసారంగా నిర్మాణాలు చేయరాదని సూచించారు.

సంక్షిప్త వార్తలు

◆ **గిర్దావర్‌గా నర్సింగ్ యాదవ్**

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం గిర్దావర్‌గా నర్సింగ్‌యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన జయభారత్‌రెడ్డి చేగుంటకు బదిలీ కాగా చేగుంట నుంచి నర్సింగ్‌యాదవ్ బదిలీపై వచ్చారు.

◆ **సమస్యలను పరిష్కరించాలి**

టేక్మాల్(మెదక్): విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు కరువు భత్యాన్ని వెంటనే ప్రకటించాలన్నారు.

◆ **మరో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం**

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామ శివారులోని పొలాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు రమేశ్, నర్సింలు మాట్లాడుతూ.. వ్యవసాయ పొలాల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు పగలగొట్టి అందులోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వాటి విలువ రూ.రెండు లక్షలకు పైగానే ఉంటుందని, ఐదు రోజుల వ్యవధిలో ఇది రెండో సంఘటన అని వారు అన్నారు.

◆ **జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం**

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట చేనేత సహకార సంఘం ఆవరణలో మంగళవారం మండల విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రమేశ్‌బాబు మాట్లాడారు. అనంతరం సీనియర్ విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి సంజీవరావు, రాంరెడ్డి, వీరయ్య, బాల కిష్టారెడ్డి, సుధాకర్, బాగారెడ్డి పాల్గొన్నారు.

◆ **క్రీడాకారులకు టీషర్ట్‌లు అందజేత**



మనోహరాబాద్(తూప్రాన్): మండల స్థాయిలో జరిగిన సీఎం క్రీడల్లో గెలుపొందిన మండల క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు వెళ్తున్నందున వారికి భాస్కర్‌యాదవ్ టీషర్ట్‌లను మంగళవారం అందజేశారు.

◆ **ఆర్టిజెన్ కార్మికుల ధర్నాకు రండి**

పాపన్నపేట(మెదక్): డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టిజెన్‌లు ఈ నెల 18న ఇందిర పార్కు వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని మెదక్ జిల్లా టీవీఏసీ జాయింట్ సెక్రటరి చంద్రబానప్ప పిలుపునిచ్చారు. సమస్యల సాధనే లక్ష్యంగా, యూనియన్ల కతీతంగా ప్రతీ ఆర్టిజెన్ హాజరు కావాలని కోరారు. ఆర్టిజెన్ కార్మికుల కన్వర్షన్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడంలేదన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

◆ **ఏడు ద్విచక్ర వాహనాల సీజ్**

టేక్మాల్(మెదక్): ఎలాంటి డాక్యుమెంట్స్ లేని ఏడు ద్విచక్ర వాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్ఐ రాజేశ్ మంగళవారం తెలిపారు. టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు ద్విచక్ర వాహనాల గుర్తించి కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్ ఆవరణలో భద్రపర్చామన్నారు. ఈ వాహనాలకు సంబంధించి వాహనదారులు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

◆ **మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి**

శివ్వంపేట(నర్సాపూర్): పేద, మధ్య తరగతి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నట్లు ఐటీసీ బంధన్ కునేఘర్ శివ్వంపేట బ్రాంచి మేనేజర్ ముజేందర్ అన్నారు. మండలంలోని గూడూర్ గ్రామంలో మహిళలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ నుంచి మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచితంగా 15 వేల వరకు రుణాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది శ్రీలత, లావణ్య, నాగరాజు, శ్రీకాంత్ ఉన్నారు.

◆ **కేజీబీవీలో డ్రైనేజీ సమస్యకు చర్యలు**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ శివారులోని కేజీబీవీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని తహసీల్దార్ ముసాద్దిక్, మండల విద్యాధికారి విఠల్ అన్నారు. వారు కేజీబీవీ పరిస్థితులను పరిశీలించారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేజీబీవీలో చాలా కాలంగా డ్రైనేజీ సమస్య ఉందని, ఈ మధ్యనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. కేజీబీవీ లో గుంత తీసి, ఇంకుడు గుంత నిర్మించి, డ్రైనేజీ నీరు ఇంకుడుగుంతలోకి వెళ్లేలా పైప్‌లైన్ ఏర్పాటు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఆర్ఐ సునీల్‌చౌహాన్, కేజీబీవీ సిబ్బంది అంజలి, ఉమామహేశ్వరి, మధులత తదితరులు పాల్గొన్నారు.

◆ **క్రీడలతో మానసికోల్లాసం**



నర్సాపూర్ రూరల్: క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని, శరీర, మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని నర్సాపూర్ ఎస్ఐ లింగం, విష్ణు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ అన్నారు. మంగళవారం విష్ణు కప్2024 క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ పోటీల్లో కబడ్డీ, క్రికెట్, త్రోబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, సురేశ్, మురళీధరన్, శ్రావణి, సాయి, రాజు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

◆ **నర్సరీ నిర్వహణ పనుల పరిశీలన**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న నర్సరీ నిర్వాహణ పనులను ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలను పరిశీలించి ఈజీఎస్ కూలీలకు అవగాహన కల్పించారు. గతంలో నాటిన మొక్కలను సంరక్షించాలని గ్రామ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి సూచించారు.

◆ **శబరిమలకు అయ్యప్పస్వాములు**

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో మండల దీక్ష తీసుకున్న అయ్యప్పస్వాములకు మంగళవారం గురుస్వామి విఠల్ మహరాజ్ ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు కట్టారు. అనంతరం ఇరుముడులు తలపై పెట్టుకొని శబరిమలకు వెళ్లారు.

◆ **ఎల్లమ్మ ఆలయంలో పూజలు**

తూప్రాన్: పట్టణంలోని ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్టారెడ్డి, జానకిరాంగౌడ్, రఘుపతి పాల్గొన్నారు.